ChimataMusic.com

# కొమ్మ మీద కోకిలమ్మ కుహు అన్నది..

**చిత్రం: కోకిలమ్మ (1983)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: M S విశ్వనాథన్**

---

**పల్లవి:**

కొమ్మ మీద కోకిలమ్మ కుహు అన్నది..

కుహుకుహు అన్నది..

అది కూన విన్నదీ.. ఓహో అన్నది!!

కొమ్మ మీద కోకిలమ్మ కుహు అన్నది..

కుహుకుహు అన్నది..

అది కూన విన్నదీ.. ఓహో అన్నది!!

**చరణం 1:**

ఈనాడు చిగురించు చిగురాకు వగరే.. ఏ గొంతులో రేపు ఏ రాగమౌనో??

ఈనాడు చిగురించు చిగురాకు వగరే.. ఏ గొంతులో రేపు ఏ రాగమౌనో??

నాడు ఆ రాగమే గుండె జతలో..తాను శృతి చేర్చి లయకూర్చునో??

నాడు ఆ రాగమే గుండె జతలో..తాను శృతి చేర్చి లయకూర్చునో??

అని తల్లి అన్నది.. అది పిల్ల విన్నది !!

విని నవ్వుకున్నదీ.. కలలు కన్నది !!

అని తల్లి అన్నది.. అది పిల్ల విన్నది !!

విని నవ్వుకున్నదీ.. కలలు కన్నది !!

కొమ్మ మీద కోకిలమ్మ కుహు అన్నది..

కుహుకుహు అన్నది..

అది కూన విన్నదీ.. ఓహో అన్నది!!

## చరణం 2:

ఈ లేత హృదయాన్ని కదిలించినావు.. నాలోన రాగాలు పలికించినావు..

ఈ లేత హృదయాన్ని కదిలించినావు..న్ ఆలోన రాగాలు పలికించినావు

నాకు తెలిసింది నీ నిండు మనసే.. నేను పాడేది నీ పాటనే..

నాకు తెలిసింది నీ నిండు మనసే.. నేను పాడేది నీ పాటనే..

అని ఎవరు అన్నది?? అది ఎవరు విన్నది??

ఈ చిగురు చెవులకే.. గురుతు వున్నది!!

అని ఎవరు అన్నది?? అది ఎవరు విన్నది??

ఈ చిగురు చెవులకే.. గురుతు వున్నది!!

కొమ్మ మీద కోకిలమ్మ కుహు అన్నది..

కుహుకుహు అన్నది..

అది కూన విన్నదీ.. ఓహో అన్నది..